## పాలమూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్‌లో పాల్గొన్న జడ్పిచైర్మన్ సరిత

**గద్వాలప్రతినిధి మార్చి11 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి కాం గ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన కార్యక్రమం లో జడ్పిచైర్మన్ సరిత పాల్గొ న్నారు. ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి రిటర్నింగ్ ఆఫీసులో కలెక్టర్ జి.రవినాయక్‌కు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, రాజేశ్‌రెడ్డి, వంశీకృష్ణ, శంకర్, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి, సీడబ్ల్యుసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకరలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో ఎస్బిఐ కార్యాలయం ముందు ధర్నా..

**ఆత్మకూర్ మార్చి 11 ప్రభాతవార్త:** ఆత్మకూరు ఎస్‌బిఐ బ్యాంకు ముందు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కార్యదర్శి ఎస్.రాజు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీఎస్ గోపి సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి.వెంకటేశ్ ఎస్.అజయ్ మాట్లాడుతూ దేశంలో ఎలక్ట్రోరల్ బండ్ల విషయంలో కమిషన్‌కు ఇవ్వలేదని ఈ సమాచారాన్ని ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని గత నాలుగు సంవత్సరాలలో ఎన్నికల బండ్లు ఎన్ని అమ్మారో కొన్న వారి వివరాలు ఇవ్వాలని ఎలక్షన్ కమిషన్ కోరితే వాటిని ఇవ్వకుండా ఎస్బిఐ బ్యాంకు పరోక్షంగా బిజెపికి మద్దతు పలుకుతుందని పేదల డబ్బులతో నడుస్తున్న బ్యాంకులు జవాబుదారిగా ఉండాలని ఇప్పటికైనా ఎన్నికల బాండ్ల వివరాలు సమర్పించాలని లేని యెడల ప్రజల విశ్వాసనీయత బ్యాంకుల పట్ల తగ్గుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఎన్నికల కోసం వాడుకుంటున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## నక్కలపల్లి కొత్త పంచాయితీ కార్యదర్శికి సన్మానం..

**ఇటిక్యాల మార్చి 11 ప్రభాతవార్త:** ఇటీవల మండల పరిధిలోని గ్రామాలలో పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శులు బదిలీపై వెళ్లారు. బదిలీలలో భాగంగా నక్కల పల్లి గ్రామపంచాయితీ కార్యద ర్శిగా ఉండవెల్లి మండలం తక్కశిల గ్రామపంచాయితీ నుండి కే. బాలకృష్ణ నక్కలపల్లి గ్రామపంచా యితీ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణను సోమావారం కొత్త దేవరపల్లి గ్రామం నుండి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్‌కుమార్, రంగన్న, వీరశేఖర్, పరుశరాముడు, తదితరులు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మండల యూత్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజకుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయితీ నక్కలపల్లి కొత్తదేవరపల్లి గ్రామాల అభివృద్ధికోసం ప్రజలకు కావాల్సి న మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి పనులు చేసేలా దృష్టి పెట్టాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు.



## పాలమూరు రైతు బిడ్డ రసాయన శాస్త్రంలో డాక్టరేట్ పట్టా

**వనపర్తిటౌన్, మార్చి11, ప్రభాతవార్త:** వనపర్తి కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకురాలైన ఆర్.స్వాతి నిరంతర విద్యా పరిశోధనలతో డాక్టరేట్ సాధించడం పై పలువురు ప్రశంసలు అందుకుంటుంది. ప్రాథమిక ఉన్నత విద్యాభ్యాసం వనపర్తిలోనే సాగింది పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉస్మానియా యూనివర్సిటీలో చేశారు. ఎపిపిఎస్సి నుంచి పదేళ్ల క్రితమే (2013) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలిగా ఎన్నికైనప్పటికీ రైతు కుటుంబాన్ని నుంచి వచ్చిన స్వాతి పట్టణ ప్రాంతాల్లో హైదరాబాద్ వంటి మహానగరాల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలిగా అవకాశం వచ్చినప్పటికీ తన సొంత ఊరికి సేవ చేయాలనే ఉద్దేశంతో కేడిఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వనపర్తి లో అధ్యాపకురాలిగా పనిచేస్తోంది. ఎంతో మంది గ్రామీణ విద్యార్థులకు విద్యలో రాణించడానికి ఎన్నో స్ఫూర్తిదాయకమైన విషయాలు చెబుతూ ఉన్నత లక్ష్యాల వైపు విద్యార్థులు ప్రయాణించేలా వారికి సలహాలు సూచనలు ఇస్తూ పలువురు ప్రశంసలు అందుకుంటుంది. గ్రామీణ కుటుంబ నేపథ్యం, కుటుంబ సభ్యుల సహకారంతో పాటు, అధ్యాపకుడైన భర్త భగవంత్ రెడ్డి ప్రోత్సాహంతో, తన పరిశోధనలు కొనసాగించి డాక్టరేట్ సాధించింది. రసాయన శాస్త్రంలో మైక్రో వేవ్ అసిస్టెంట్ సింథసిస్ అప్లికేషన్ పై ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయంల నుంచి డాక్టరేట్ అందుకుంది డాక్టరేట్ సాధించడం పై ప్రిన్సిపాల్ డాక్టర్. కే.చంద్రశేఖర్ సహ అధ్యాపకులు విద్యార్థుల అభినంధనలు, ప్రశంసలు అందుకుంటుంది.



## నా ఆరోగ్యం బాగైంది సార్..

### మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు.. తెలిపిన కిడ్నీ బాధితుడు పవన్‌కుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 11 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సత్యమన్న కాలనీకి చెందిన పవన్‌కుమార్ కిడ్ని సంబంధిత సమస్యతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం రూ.1,50,000ల ఎల్‌ఓసి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మూడు నెలల క్రితం అందజేశారు. కిడ్ని శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్యం కుదుటపడటంతో సోమవారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి పవన్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పేద కుటుంబానికి చెందిన తనకు శ్రీనివాస్‌గౌడ్ సర్ అందించిన సహాయంతోనే తిరిగి ఆరోగ్యవంతుడిని ఐనట్లు పవన్‌కుమార్ పేర్కొన్నారు. అనారోగ్య సమస్య తీవ్రంగాఉన్న సమయంలో కుటుంబ పరిస్థితివివరించిన వెంటనే శ్రీనివాస్‌గౌడ్ స్పందించి నిమ్స్ వైద్యులతో మాట్లాడడంతోపాటు వైద్యానికి అవసరమైన ఎల్‌ఓసి అందించినట్లు చెప్పారు.



## నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

**జడ్చర్ల, మార్చి 11 ప్రభాతవార్త :** అంగన్‌వాడి కేంద్రాల్లో సిసి కెమెరాలు బయోమెట్రిక్ విధానాన్ని రాష్ట్రప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. సత్తయ్య డిమాండ్ చేశారు. జడ్చర్ల సిడిపిఓ కార్యాలయం ఆవరణలో కొద్దిసేపు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్‌వాడి కేంద్రాల్లో సిసి కెమెరాలు బయోమెట్రిక్ పెట్టాలని నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఐసిడిఎస్ ఏర్పడి 48 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు 60 శాతం కేంద్రాలకు పక్కా భవనాలు లేవని, 90 శాతం అంగన్‌వాడి కేంద్రాల్లో డబుల్ సిలిండర్లు లేవని కొన్ని కేంద్రాల్లో బాత్‌రూములు, మంచి నీటి సౌకర్యం, కంపౌండ్లు లేవని 15 ఏళ్లుగా మెస్ ఛార్జీలు పెంచకపోవడం వల్ల పెరుగుతున్న ధరలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పురుగుల బియ్యం, ముక్కిపోయిన పప్పు, కోడిగుడ్ల సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ పరిరక్షణ కోసం సూపర్‌వైజర్లు హరికృష్ణ యాప్స్ అనేకం ఉండగా కొత్తగా వీటిని ఏర్పాటు చేయాల్సి న అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వేల పేరుతో బయట తిరిగే ఉద్యోగులకు బయోమెట్రిక్ పెట్టడాన్ని తప్పుపట్టారు. కార్యక్రమంలో సరోజ, ప్రభావతి, రాజ్యలక్ష్మి, మహేశ్వరి, కమల, పద్మ, విమలమ్మ, జ్యోతి పాల్గొన్నారు.



## కుమ్మెర జాతరలో మహిళ మృతి..

**బిజినపల్లి, మార్చి 11 ప్రభాతవార్త :** కుమ్మెర జాతరలో ఆదివారం రాత్రి తాడూరు మండలం చర్ల తిరుమలాపూర్ గ్రామానికి చెందిన బోనాసి మంగమ్మ (48) మృతి చెందినట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లుగా భావించిన పోలీసులు మహిళ ఫొటోలు వాట్సాప్ గ్రూప్‌లో షేర్‌చేశారు. గుర్తించిన కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించారు. భర్త రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



# భూత్పూర్ మండల పరిషత్‌లో కొనసాగుతున్న సామాజిక తనిఖీలు..!!

### - హాజరైన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ఆడిట్ అధికారులు..

**భూత్పూర్, మార్చి 11, ప్రభాతవార్త :** గ్రామాల్లో నిరుద్యోగితను తొలగించి వారికి ఏడాదిలో వంద రోజుల పనిదినాలు కల్పించి తద్వారా వారిని ఆదుకునేందుకు 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్‌ఆర్‌ఈజీఎస్)ను కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని విస్తరించేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్)మార్చి గ్రామీణ కూలీలు, వ్యవసాయ కలీలకు పనిదినాలు కల్పించేందుకు పథకాన్ని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాల్లో విస్తరించారు. గ్రామాల్లో మట్టి రోడ్ల నిర్మాణాలు, ట్యాంకులు, చెట్ల పెంపకం, సామాజిక వనపథకాలు, గుంతలు తవ్వడం, పూడ్చడం వంటి చిన్న చిన్న పనులకు ఈ పథకం కింద గ్రామీణులకు చేతినిండా పనికల్పిస్తున్నారు. ఇందులో క్షేత్ర సహాయకులు(ఫీల్డ్ అసిస్టెంట్లు), సాంకేతిక సహాయకులు(టెక్నికల్ అసిస్టెంట్లు), గ్రామ కార్యదర్శులు(పంచాయతీ సెక్రటరీలు), ఎపీఓలు, పీఓలను పర్యవేక్షణకు నియమించి ఉపాధి హామీ పనులు సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పనులు స్థానిక సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపిటీసీల ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రతీ ఏటా జిల్లా స్థాయి అధికారులు సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో సామాజిక తనిఖీ(సోషల్ ఆడిట్)లు చేస్తారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల సమక్షంలో సోషల్ ఆడిట్ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సోమవారం భూత్పూర్ మండలపరిషత్ కార్యాలయంలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద నిర్వహించిన 14వరౌండ్ 2022-2023సంవత్సరంలో 605పనులకు గాను రూ.3కోట్ల 52లక్షల 79వేల117రూపాయలకుగాను సోషల్‌ఆడిట్‌ను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి(డీఆర్‌డీఓ) నర్సింహులు, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి ముషాయిదా బేగం, ఓంబడ్స్ పర్సన్ సంతోష్ బృందం నిర్వహించారు. చాలా గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు సంబంధిత అధికారుల సంతకాలు లేకుండా బిల్లులు డ్రా చేసినట్లు తేల్చారు. ఎంబి రికార్డు చేయకుండా, పిట్స్ వేయకుండా, ఎస్టిమేట్ చేయకుండా గుడ్డిగా బిల్లులు చేసినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు ఫీల్డ్‌అసిస్టెంట్లు, పీఎస్‌లు, టెక్నికల్ అసిసెంట్లు, ఎపీఓలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంబి రికార్డులు చేయకుండా, కొన్ని గ్రామాల్లో జాబ్ కార్డులు ఇచ్చినట్లు, జాబ్ కార్డుల్లో ఉండి వాస్తవానికి లేని వారి పేర్లు తొలగించకుండా అలాగే రికార్డులు చూపించడాన్ని జిల్లా అధికారులు తప్పు పట్టి ఈజీఎస్ సిబ్బంధి, ఉద్యోగుల్ని నిలదీశారు. చెట్లు లేకున్నా చెట్ల పెంపకాన్ని రికార్డుల్లో చూయించడాన్ని అధికారులు తప్పు పట్టారు. భూత్పూర్ మండలంలోని కొన్ని గ్రామాల్లో ఈజీఎస్ పనులు అవకతవకలు జరిగాయని అధికారులు కనిపెట్టారు. ఆడిట్ రాత్రి పొద్దుపోయే దాకా జరిగింది. భూత్పూర్ మండల పరిషత్ అధికారి ప్రభాకర్ ఆధ్యక్షతన జరిగిన ఈ సోషల్ ఆడిట్‌లో ఆయా గ్రామాల సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



భూత్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్‌డీఓ పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈజీఎస్ సోషల్ ఆడిట్

# మహిళల హాకీ జట్టుకు వనపర్తి జిల్లా హాకీ క్రీడాకారులు ఎంపిక..

**వనపర్తి టౌన్ మార్చి 11 ప్రభాతవార్త:** మార్చి నెల 13వ తేది నుండి 23వ తేది వరకు మహారాష్ట్ర పూణేలో నిర్వహించే జాతీయ మహిళల హాకీ క్రీడోత్సవాలలో పాల్గొనేటువంటి తెలంగాణ రాష్ట్ర సీనియర్ మహిళల జట్టుకు వనపర్తి జిల్లా హాకీ ప్లేయర్స్ ఈశ్వరమ్మ, అచల ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ సహయ కార్యదర్శి బి.కుమార్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పి.మన్యం యాదవ్ సంయుక్తంగా తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారినీలకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, తెలంగాణ హాకీ రాష్ట్ర అధ్యక్షులు హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కొండా విజయ్‌కుమార్, తెలంగాణ హాకీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిఆర్ బీమ్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. కొండా విజయ్‌కుమార్ మాట్లాడుతూ వారం రోజులు నిర్వహించినటువంటి కోచింగ్ క్యాంపుకు క్రీడాకారులకు ట్రాక్ షూట్‌కి అయినటువంటి ఖర్చును హోప్ ఫౌండేషన్ ద్వారా అందించామని, అదే విధంగా ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి టోర్నమెంట్స్ నిర్వహణకు ఆరు లక్షల రూపాయల ఆర్థిక సాయం జాతీయస్థాయిలో పాల్గొని క్రీడాకారులకు ట్రాక్ సూట్ అయ్యేటటువంటి ఖర్చును హోప్ ఫౌండేషన్ ద్వారా అందిస్తామని వారు తెలిపారు. భవిష్యత్తులో జాతీయస్థాయి టోర్నమెంట్‌ని తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడానికి సన్నాహాలు చేయాలని రాష్ట్ర కమిటీకి సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిఆర్ బీమ్‌సింగ్ మాట్లాడుతూ జాతీయ మిగతావిభాగాల జాతీయ క్రీడల షెడ్యూలు విడుదలైందని రాష్ట్రంలోని అన్ని జిల్లాల క్రీడల షెడ్యూలు విడుదలైందని రాష్ట్రంలోని అన్ని జిల్లాల హాకి క్రీడాకారులు నిత్య సాధన చేస్తూ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని వారు కోరారు. అనంతరం తెలంగాణ సీనియర్ మహిళల జాతీయ హాకీ జట్టుకు ట్రాక్ షూట్స్ అందివ్వడం జరిగింది. జాతీయ స్థాయిలో మంచి ప్రత్యేక కనబరిచి రాష్ట్రనికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాకి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోటూరి శ్రీనివాస్ గౌడ్, ట్రెజరర్ కళ్యాణి, రంగారెడ్డి, జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కరీంనగ్ జిల్లా కార్యదర్శి సురేందర్ సింగ్, వనపర్తి జిల్లా ట్రెజరర్ నిరంజన్ గౌడ్, కోచ్ మేనేజర్లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.





ఎంపికైన క్రీడాకారులకు ఆట సామాగ్రి అందిస్తున్న హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండా విజయ్‌కుమార్

# కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపట్ల ప్రజల అసహనం..

### రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ దే విజయం.. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**గోపాలపేట మార్చి 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు పట్ల ప్రజలు అసహన్నంగా ఉన్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం గోపాలపేట మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్‌లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రేవల్లి గోపాలపేట మండలంలోని అన్ని గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయ శంఖం మోగుతుందని అన్నారు. కాబట్టి నాయకులు, కార్యకర్తలు దృష్టి పెట్టి విజయానికి కృషి చేయాలని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ పతనానికి కారణమైన వారిని గుర్తించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన ఒక్క నెలలోనే ప్రజలలో వ్యతిరేకత మొదలైందని అన్నారు. ప్రభుత్వాన్ని నడిపే సమర్థత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రైతుబంధురైతు రుణమాఫీ ధాన్యం కొనుగోలుపై 500 బోనాల నిలుపుకోవాలన్నారు. అదే విధంగా రైతులకు సాగునీరు కరెంటు ఇవ్వలేకపోవడం పట్ల రైతులు సాగు చేసిన పంటలను మూగజీవాలకు మేతగా వేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. ఆరు గ్యారెంటీలు 420 మోసం అన్నారు. ఇక నుంచి మండల కమిటీలు గ్రామ కమిటీలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ కోసం నిరంజన్ రెడ్డి కోసం పనిచేసే వాళ్ళ మాత్రమే బిఆర్ఎస్ పార్టీలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్ నాగం తిరుపతిరెడ్డి, కురుమూర్తి యాదవ్, చంద్రశేఖర్, నందిమల్ల అశోక్ సేనాపతి తిరుపతయ్య, మధుసూదన్‌రెడ్డి, శేఖర్ హర్యానాయక్, మసీద్ శ్రావణ్, వడ్డేమాన్ రవి రాజారెడ్డి, బిల్లకండి రాజు, శేఖర్ యాదవ్, ఎంపిటిసిలు తాజా మాజీ సర్పంచులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



హాజరైన ఉమ్మడి మండలాల నాయకులు, కార్యకర్తలు

## ఎమ్మెల్సీ నామినేషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి



**నారాయణపేట ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త :** సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాన్య జీవన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి పరామర్శ..



**వనపర్తిటౌన్ మార్చి11 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని గాంధీ చౌక్ మృతురాలు కుటుంబం సభ్యులను కొడుకులను గఫార్, జబ్బార్ పరామర్శించినా మాజీ మంత్రి వారి మాతృమూర్తికి శాంతి చేకూరాలని భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ కౌన్సిలర్ రహీం, ఆరిఫ్, జోయేబ్, పాషా, ఖాదర్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అమిస్తాపూర్‌లో లెప్రసీ క్యాంప్..!!

**భూత్పూర్, మార్చి 11, ప్రభాతవార్త :** భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా సోమ వారం పట్టణంలోని అమిస్తాపూర్ కుష్టువ్యాధి గుర్తింపు, నివారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ నెల 11 నుంచి 14వ తేది వరకు పక్షం రోజుల పాటు ప్రతి గ్రామంలో కుష్టువ్యాధిని గురించేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ తెలిపారు. ఈ పక్షం రోజులు ఆరోగ్య సిబ్బంధి, ఆశకార్యకర్తలు ఇంటింటికి వెళ్లి రోగులను గుర్తించి తగిన మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. చర్మంపైన పాలిపోయిన గోదుమరంగు, రాగి రంగు స్పర్శజ్ఞానం లేని తెల్లమచ్చలు, కాళ్ల చేతులు, నరాల్లో వాపులు, నొప్పి, బలహీనత, తిమ్మిర్లు, ముఖంపై చెవి బయట నూనె పూసినట్లు మెరుస్తున్న వైనం, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం, చేతివేళ్లు, అరికాళ్లలో స్పర్శను కోల్పోయినట్లుండడం వంటి లక్షణాలుంటే కుష్టువ్యాధిగా నిర్ధారించి తగిన మందులు పంపిణీ చేస్తామని డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ తెలిపారు. సోమవారం అమిస్తాపూర్‌లో నిర్వహించిన కార్యక్ర మానికి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రిష్ణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శంకర్, జిల్లా కుష్టువ్యాధి నివారణ అధికారిణి జరీ నాతో పాటు పీహెచ్‌సీ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అయూబ్‌ఖాన్, హెల్త్ అసిస్టెంట్లు ప్రమోద్‌కుమార్, కృపావతి ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంధి పాల్గొన్నారు.



కుష్టువ్యాధి నివారణ శిబిరంలో పాల్గొన్న డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ క్రిష్ణ, డాక్టర్ శంకర్, జరీనా, డాక్టర్ రబ్ తదితరులు

# సూపరింటెండెంట్ నరేందర్ కుమార్‌కి దక్షిణ భారత బెస్ట్ డాక్టర్ అవార్డు

**వనపర్తి టౌన్, మార్చి 11, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ఈ మధ్య దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక అవార్డు రాష్ట్రంలోని మూడు విభాగాల్లో ప్రావీణ్యం సాధించిన, మూడు విభాగాల వ్యక్తులను గుర్తించి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మారక అవార్డు ప్రకటించినందున దాంట్లో ముఖ్యులుగా డాక్టర్ నరేంద్ర కుమార్ ఉండడంతో పాటు ఆయనకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా సన్మానించి అవార్డు ఇచ్చిన క్రమంలో, వనపర్తి పట్టణానికి వనపర్తి జిల్లాకు పేరు వచ్చిందని, వనపర్తికి పేరు తెచ్చిన మన జిల్లా సూపరింటెండెంట్ డా.నరేందర్ కుమార్ కి ఐక్యవేదిక ఘనంగా సన్మానించడం జరుగుతుందని ఇలాంటి వ్యక్తులు వనపర్తి లో పనిచేస్తూ వనపర్తికి మంచి పేరు తెచ్చి పెట్టడం శుభసూచకమని, ఇలాంటి వారిని వనపర్తి ఆదరిస్తుందని వారికి ప్రజల తరపున మేము ముందుకు వచ్చి ఘనంగా సత్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ పేర్కొన్నారు. డాక్టర్ నరేంద్ర కుమార్ సౌత్ ఇండియాలోని 30 వేల ఆపరేషన్ చేసి రికార్డు సృష్టించారని వారికి ఈ సందర్భంగా మేము ఈ చిరు సత్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ కళాకారుడు దప్పు స్వామి, దళిత సంఘ నాయకుడు గంధం సుమన్, నాయకులు శివకుమార్, శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ నరేంద్ర కుమార్‌ని సన్మానిస్తున్న అఖిలపక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

## విద్యార్థులకి ప్యాడ్లు, పెన్నులు అందజేత




**కొత్తకోట, మార్చి 11, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యం గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మండలం సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మండలం లోని అప్పరాల (24), పామపురం (25) గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకి పరీక్ష రాసేందుకు తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ సొంత ఖర్చులతో ప్యాడ్లు, పెన్నులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గోపాల్, మున్నూరు శేఖర్, ఆకుల వెంకటయ్య, ఉపాధ్యాయబృందం, మరియు యువకులు రాజమౌళి, అశోక్, నరేష్, రవి, మైబ్బు, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే మన పార్లమెంట్ వ్యవస్థ గొప్పది : అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**గద్వాల ప్రతినిధి మార్చి 11 ప్రభాతవార్త:** ప్రపంచంలోనే మన పార్లమెంట్ వ్యవస్థ గొప్పదని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంఎఎల్‌డి కళాశాలలో సైబర్ హుడ్ యూత్ పార్లమెంటు మాక్ పార్లమెంటు అనే అంశంపై భారత ప్రభుత్వం యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ముసిని వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పార్లమెంటు యొక్క విశిష్టతను హక్కులను బాధ్యతలపై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు పాల్గొని వారి యొక్క ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కలందర్ భాష, నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి ప్రొఫెసర్ కోట నాయక్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీపతి నాయుడు, కళాశాల అధ్యాపక బృందం, ఎన్‌వైకే ప్రతినిధులు అనిల్, రాజేందర్ గౌడ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ మోసాల వలలో పల్లెజనం



**బిజినేపల్లి,మార్చి 11 ప్రభాతవార్త:** వేక్ కంపెనీ పేరిట వెబ్‌సైట్ నిర్వహించి కంపెనీలో పెట్టుబడి పెడితే 2 లక్షలకు రూ.8 లక్షలు ఇస్తామంటూ ప్రకటనలు చేసి నెత్తిన కుచ్చుటోపి పెట్టారు. స్కీంలో కొత్త వారిని చేర్చితే

- కమిషన్ ఆశచూపి లక్షల్లో మోసం
- లబోదిబోమంటున్న బాధితులు

రూ.500 నుంచి రూ. 1000 కమిషన్ ఆశచూపి సైబర్ మోసాలలో పల్లె జనాన్ని బురిడీ కొట్టించారు. ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో సైబర్ నేరస్తులు వట్టెం అల్లిపూర్ తదితర గ్రామాల్లో మోసాలకు పాల్పడ్డారు. పల్లెజనం అత్యాశ, అశ్రద్ధ, కారణం ఏదైనా ఖాతాల్లోని సొమ్ములను లక్షల్లో కాజేయడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. కొన్ని రోజులుగా వట్టెం అల్లిపూర్ తదితర గ్రామాల ప్రజలే వేక్ కంపెనీ పేరిట నిర్వహించిన కంపెనీలో పెట్టుబడి పెట్టి మోసపోయారు. వేక్ కంపెనీ ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని వాట్సాప్ ద్వారా ఆయా గ్రామాల్లోని అవగాహన లేని జనంతో ఒక్కరోజు రూ. 5 వేలు చెల్లిస్తే 25 వేల రూపాయలు తమ ఖాతాల్లో జమవుతాయని నమ్మ బలకడంతో గ్రామానికి చెందిన 30 మంది దాకా వేక్ కంపెనీ అకౌంట్లలో జమ చేసినట్లు తెలిపారు. కొందరైతే అత్యాశకు పోయి 60 మంది చొప్పున సిండికేట్‌గా మారి లక్షల రూపాయలను సైబర్ మోసగాళ్ల ఖాతాలో వేసినట్లు చెప్పారు. జనం అవగాహనా రాహిత్యం నేరగాళ్లకు అవకాశంగా మారడంతో ఇదే అదునుగా కొంతకాలం గుట్టుచప్పుడు కాకుండా కమిషన్ల ఆశచూపి అమాయక పల్లె జనాలతో తమ బంధు మిత్రులతో పెద్ద మొత్తంలో సొమ్మును ఆన్‌లైన్ రూపంలో కాజేసినట్లు బాధితులు తెలిపారు. మండలంలో మొత్తం ఇప్పటి వరకు చైన్ సిస్టమ్‌గా 150 మంది దాకా సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద మొత్తంలో మోసపోయిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే తామెక్కడ తెలిసిపోతామో అన్న బాధతో ముందుకు వచ్చేందుకు జంకుతున్నారు. కొద్దిరోజుల నుంచి వేక్ కంపెనీ వెబ్‌సైట్ నుండి చైన్‌సిస్టంగా, సిండికేట్‌గా డబ్బులు జమచేసిన తిరిగి నగదు జమ కాకపోవడంతో అనుమానం వచ్చిన బాధితులు లబోదిబోమంటున్నారు. జనం అవగాహనారాహిత్యమే నేరగాళ్లకు అవకాశంగా మారుతోందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

అమరచింత మున్సిపాలిటీ అవినీతిపై

## బహిరంగ చర్చకు సిద్ధమా?

■ మున్సిపల్ చైర్ పర్సన్‌కు కౌన్సిలర్ల సవాల్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

**అమరచింత, మార్చి11, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీలో జరిగిన అవినీతి నీ రుజువు చేస్తామని అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని మున్సిపల్ కౌన్సిలర్లు విజయ రాములు, రాజశేఖర్ రెడ్డి, మంగ లావణ్య, సింధుజ సవాల్ విసిరావు. సోమవారం అమరచింత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అమరచింత మున్సిపాలిటీలో అవినీతి జరగడం లేదని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడు పత్రిక సమావేశంలో చెప్పారని మున్సిపాలిటీ అభివృద్ధికి 10కోట్ల50 లక్షలు నిధులు వచ్చాయని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ చెప్పడం విడ్డూ రంగా ఉందని తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయశాఖ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి 18 కోట్లు నిధులు కేటాయించామని చెప్పారని వారు గుర్తు చేశారు. హరితహారం, డీజిల్, వైకుంఠ దామాలలో భారీ అవినీతి జరిగిందని ఇప్పటివరకు మున్సిపల్ అకౌంట్ నుండి మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ, కమిషనర్, అకౌంటెంట్ కలిసి 17 కోట్లు బిల్లులు డ్రా చేశారని వారు తెలిపారు. అమరచింత మున్సిపల్ కార్యాలయంలో సమస్య పరిష్కారం కోసం కాల్ సెంటర్ ఏర్పాటు చెయ్యకుండానే 96000 బిల్లు కట్టినట్లు డబ్బులు డ్రా చేశారని వారు తెలిపారు. అమరచింత రెండో వార్డు గిరిజన తండాలో సొంతనిధులతో గిరిజనులకు తాగునీటి కోసం4000 ఖర్చు పెట్టి డ్రిల్లింగ్ చేస్తే 20000 వేలు డ్రా చేశారని, అలాగే నాలుగో వార్డ్ లో కౌన్సిలర్ సింధుజ సొంత ఖర్చుతో 5000 పైపులైను వేస్తే మున్సిపల్ అధికారులు 75000 బిల్లు చేసుకున్నారని వారు తెలిపారు. అమరచింత మున్సిపాలిటీలో 75 లక్షల బడ్జెట్ ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ చెప్పారని మున్సిపల్ బ్యాంకులో చెక్కు బౌన్స్ అయిందని బ్యాంకులో ఉన్న 75 లక్షలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాపై అవిశ్వాసం కోసం కౌన్సిలర్లు అవినీతినింద వేశారని చెప్పడం సిగ్గుచేటని అవినీతి చేయకుంటే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలు ముందు ప్రజలమధ్యకు మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ చర్చకు రావాలని వారు కోరారు.

## వేములలో మహాశివరాత్రి భజన పోటీలు

**ఇటిక్యాల మార్చి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేముల గ్రామంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన భజన పోటీలలో గెలుపొందిన ప్రథమ బహుమతి వనపర్తి జిల్లా మందాపురం గెలుపొందగా వారికి ఎర్రవల్లి ఎంపిటిసి కాంగ్రెస్ నాయకుడు నీలి లక్ష్మి శ్రీనివాసులు సోమవారంఉదయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు లక్ష్మన్న, శ్యాంసుందర్రావు, శేఖర్, సురేష్, రాజేశ్, బాబు, ప్రభాకర్ పాల్గొన్నారు.

## మహిళా న్యాయమూర్తులకు సన్మానం



మహిళా న్యాయవాదులను సన్మానిస్తున్న న్యాయవాదులు

**కల్వకుర్తి, మార్చి 11 ప్రభాతవార్త:** మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని హైకోర్టు న్యాయవాది కే.శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కోర్టులో పనిచేస్తున్న న్యాయమూర్తులను సోమవారం అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది కే.శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం మహిళలను గౌరవించడం, మహిళలకు సముచిత స్థానం ఇవ్వడమేనన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సముచిత స్థానం ఇచ్చి గౌరవించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలోన్యాయవాదులుభాస్కర్, నరేందర్‌రెడ్డి, రాంగోపాల్, మల్లేష్, ప్రశాంత్, శ్రీను, గణేష్, శ్రీకాంత్, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## సామాజిక సేవ కార్యక్రమాలను విస్తృత పరుస్తాం

- కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్



సమావేశానికి హాజరైన లయన్స్‌క్లబ్ సభ్యులు

**కల్వకుర్తి, మార్చి11 ప్రభాతవార్త:** రానున్న రోజుల్లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు విస్తృత పరుస్తామని కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రీజియన్ సమావేశానికి కల్వకుర్తి నుంచి లయన్స్‌క్లబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజియన్ సమావేశంలో భవిష్యత్తులో చేపట్టే సామాజిక సేవ కార్యక్రమాల గురించి చర్చ నిర్వహించారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని 14 లయన్స్‌క్లబ్‌లకు సంబంధించిన రీజియన్ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరి శ్రీనివాస్‌రెడ్డి, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ కిషన్, శ్రీనివాస్, జూలూరు సత్యనారాయణ ఉన్నారు.

## ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



అభిమన్యురెడ్డి పెళ్లిరోజు సందర్భంగా సత్యేశ్వర అనాథ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

**రాజాపూర్,మార్చి 11 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ యువనేత సమాజ సేవ కులు చించోడ్ అభిమన్యురెడ్డి నిషితరెడ్డి పెళ్లిరోజు సందర్భంగా జడ్చర్లలోని సత్యేశ్వరా అనాథ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ తెలిపారు. సోమవారం ఈ మేరకు యువత టీం బంగారి వెంకటేష్ మాట్లాడుతూ ఆదర్శ దంపతులు పుణ్య దంపతులు చించోడ్అభిమన్యురెడ్డి పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

## ఆత్మకూరులో కేంద్ర బలగాల ఫ్లాగ్‌మార్చ్



**ఆత్మకూర్ మార్చి11 ప్రభాతవార్త:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సోమవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో కేంద్రబలగాలు ఆత్మకూరులోని పోలీస్ స్టేషన్ నుండి పట్టణంలోని పురవీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆత్మకూర్ సిఐ మహేశ్‌కుమార్ ఎస్సై నరేందర్‌ల ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగేందుకు గాను ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. పోలీసు స్టేషన్‌నుండి గాంధీ చౌరస్తా ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయాల మీదుగామూలమల్ల ఎక్స్ రోడ్డు వరకుకేంద్రబలగాలుఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతదేహం లభ్యం



**రేవల్లి మార్చి11 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని శానాయిపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ మృతదేహం లభ్యం అయిన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికుల సమాచార ప్రకారం మండల పరిధిలోని శానాయిపల్లి గ్రామానికి చెందిన సాతర్ల లక్ష్మమ్మ 50 నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని గుడిపల్లి గ్రామానికి చెందిన ఓవ్యక్తితో వివాహం చేయడం జరిగింది. అనుకోని కారణాల వల్ల భర్త, భార్య విడిపోయారు. ఆ తర్వాత సొంత గ్రామమైన శానాయిపల్లిలో తన మేన అల్లుడు దగ్గర గ్రామంలోనే ఉంటూ జీవనం సాగిస్తుంది. బండరాయిపాకుల స్మశాన వాటిక నుండి రేవల్లికి వెళ్లే దారిలో కెనాల్ కాలువలో అనుమానస్పదంగా లక్ష్మమ్మ మృతదేహ లభ్యం కావడంతో ఎప్పుడు ఎలా జరిగింది. అనే పూర్తి వివరాలు తెలియజేసింది.

## శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్‌మార్చ్

- సమస్యాత్మక ప్రాంతాలలో ప్రజలకు భరోసా కల్పించేందుకు నిర్వహణ
- డీఎస్పీ వెంకటేశ్వరరావు



కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతు

**వనపర్తి టౌన్,మార్చి11,ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీరక్షిత కె మూర్తి ఆదేశానుసారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, బరోసా, భద్రత కలిగేలా జిల్లా పోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతు అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి ఏర్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రం లో సోమవారం ఉదయం జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ కవాతు ను పాలిటెక్నిక్ కాలేజ్ నుండి ప్రారంభమై, వివేకా నంద చౌరస్తా, టౌన్ పోలీస్ స్టేషన్, శంకర్ గంజ్, గాంధీ చౌక్, గాంధీనగర్, మారెమ్మ కుంట, అంబేద్కర్ చౌక్, రాజీవ్ చౌక్, బస్ డిపో మీదుగాటౌన్ హాల్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు. బందోబస్తుమాత్రమే కాకుండాడబ్బు, మద్యం, ఇతర విలువైనవస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్పోస్టులలో పకడ్బందీగా బందోబస్తుఏర్పాటు చేయడంజరిగిందని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అడిషనల్ ఎస్పీఏఆర్శ్రీ వీరారెడ్డికేంద్ర సాయుధ బలగాల అసిస్టెంట్ కమాండెంట్ శ్రీరాము మండల్, వనపర్తి సిఐ నాగభూ షణం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌టౌన్ ఎస్ఐలుజయన్న, రామరాజు ఆర్ఎస్ఐలు, వినోద్, సురేందర్, పోలీసులుకేంద్రసాయుధ బలగాలు పాల్గొన్నారు.

## ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- సిఐ చంద్రశేఖర్



ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 11 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే శాంతియుత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో (ఐటిబిపి) ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, అలాగే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం అని సిఐ తెలిపారు. మాగనూరు టౌన్ వాడ్యాట్ గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సోదరుడి జన్మదిన వేడుకలు

రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం



ఎమ్మెల్యే సోదరుడి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**రాజాపూర్,మార్చి 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి సోదరుడు జనుంపల్లి దుష్యంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈ మేరకు రాజాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోనెల రమేష్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించారు. అలాగే కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే దుష్యంత్‌రెడ్డి భవిష్యత్తులో మరిన్ని జన్మది వేడుకలు జరుపుకోవాలని రమేష్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య, ఎంపిటిసి సునిత భర్త శ్రీనివాస్ నాయక్, నరహరి, శివకుమార్, రమణ, వెంకట్‌నాయక్, పోలేపల్లియాదయ్య, శేఖర్‌గౌడ్, కాంత్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

-గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మార్చి 11 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై గతప్రభుత్వ హయంలో నెల రోజులకు పైగా సమ్మె చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి వయస్సు మించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో కొత్త వారికి ఉద్యోగం ఇచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యంతో పాటు ఐడెంటికార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీనాయకులు, మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ ఆంజనేయులు, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, బాలస్వామి, శివరాములు, మహేష్, శంకర్, అర్జున్, మండల అధ్యక్ష కార్మికులు తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**వనపర్తి టౌన్ మార్చి 11 ప్రభాతవార్త:** వనపర్తి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవ స్థానంలో బ్రహ్మోత్స వాలు భాగంగా మొదటి రోజు ఉదయం 9గంటలకు అగ్ని ప్రతిష్ట, తర్వాత హోమశాలలో నిత్య హోమము, విశేషంగా గరుడ హోమము నిర్వహించబడింది. ఈ సందర్భంగా సంతానం కావలసినవారు పదకొండు మంది జంటలు పాల్గొన్నారు. గరుడ ద్వజా రోహణము తదుపరి 20 జంటలు గరుడ ప్రసాదము తీసుకున్నారు. బలి హరణము తదుపరి తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించబడింది. యజ్ఞచార్యులు శ్రీసుధాన్వనాచార్యులు ఆధ్వర్యంలో ఈరోజటి కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి కార్యకర్తలు స్థానిక వార్డు కౌన్సిలర్ అలేఖ్య తిరుమల్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్లానింగ్ బోర్డు వైస్‌చైర్మన్ చిన్నారెడ్డి, దాత శ్రీ తిరుమల మహేశ్ పాల్గొ న్నారు. తదనంతరం కొందరు సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో అందరు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలి

-సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు



ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** ఎలక్టోరల్ బాండ్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంక్ ముందు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై ఎన్నికల బాండ్లను అడ్డగోలుగా తీసుకున్నదని, దాని ద్వారా వేల కోట్ల రూ॥లను బీజేపీ ఖాతాలో జమ చేసుకొని ఎన్నికల కోసం వాడుకుంటున్నారని, వీటిని వెంటనే ఎన్నికల కమిషన్ బహిర్గతం చేయాలని, ఎస్‌బీఐ వెంటనే బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్‌బీఐ చైర్మన్ బీజేపీకి నరేంద్రమోడీకి లోపల సహకరిస్తుందని, అందుకే సమయం కావాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారని, సుప్రీంకోర్టు వెంటనే వివరాలు ఇవ్వాలని ఆదేశించాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేశ ప్రజలందరికిఎలక్ట్రాన్ల బాండ్ల వివరాలుతెలువాలని, అందులో నైతిక ప్రజలను అర్థం చేసుకుంటారని, దీని ద్వారా బీజేపీ నిజాయితీ ప్రజలకు బట్టబయలవుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత, జిల్లా నాయకులు అశోక్, రామయ్య, సత్యనారాయణ, శివరాం, రవి, కార్తీక్, చారి తదితరులు ఉన్నారు.

## రేపు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం



ఎక్సైజ్ సీఐ జి.వెంకట్‌రెడ్డి

**కల్వకుర్తి, మార్చి11 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎక్సైజ్ కార్యాలయ పరిధిలో పట్టుబడిన వాహనాలకు బుధవారం వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ జి.వెంకట్‌రెడ్డి తెలిపారు. బెల్లం, సారా తయారీకి కావాల్సిన వస్తువులను అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన 12 వాహ నాలకు వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగి వేలం పాటలో పాల్గొనేవారు నిర్ధేశించిన రుసుం చెల్లించి వేలంలో పాల్గొనాలని సీఐ పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు వేలం పాట ప్రారంభ మవుతుందని, అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

## రైతుబంధు ఎందుకు వేయడం లేదో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులకు చెప్పాలి

పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రుద్ర సముద్రం రామలింగం

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త :** పీఠం ఎక్కక ముందు ఒకమాట పీటమెక్కిన తర్వాత ఒకమాట ఇది గతంలో అందరూ అనే మాటనే ఇప్పుడు కూడా అదే జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం రెండవ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి తను అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటన్నింటినీ తుంగతో తొక్కుతున్నాడు. ఈ రాష్ట్రంలో అత్యధిక మంది రైతు కుటుంబాలు ఉన్నాయి. నేను అధికారంలోకి వస్తే రైతుబంధును 16 వేలకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటినఎందుకు ఇవ్వడం లేదనిఆయన అన్నారు. నేను వచ్చిన మరుసటి రోజునుంచే రైతు రుణమాఫీ చేస్తానని రైతుబంధు పెంచిస్తా, ఆసరా పెన్షన్ పెంచిస్తా అలాగే ఉద్యోగ నోటిఫికేషన్లు, క్యాలెండర్ ప్రకా రం వేస్తా కళ్యాణలక్ష్మి పెంచి ఇస్తా అని చెప్పి ఈ రోజు వరకు ఇందులో ఏ ఒక్కటికూడా అమలుచేయడం లేదు. గత ప్రభుత్వంఇచ్చిన నోటిఫికేషన్ల ఉద్యోగాలనే ఈ ప్రభుత్వంలో ఉన్న రేవంత్‌రెడ్డి పోస్టింగ్‌లు మాత్రమే ఇస్తున్నారు. దానికి గాను మూడునెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చిన అని చెప్పడంచాలా విడ్డూరంగాఉందని రామలింగం అన్నారు. కార్యక్రమంలో స్ఫూర్తికళాశాలప్రిన్సిపల్ సుదర్శన్, మహేష్, జుబేర్, నర్సింహా అన్నారు.



మాట్లాడుతున్న పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్ర రామలింగం

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**కల్వకుర్తి, మార్చి 11 ప్రభాతవార్త:** పట్టణంలోని 7 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం ఫీజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలకు 1656 మంది విద్యార్థులకు గాను 1545 విద్యార్థులు పరీక్షలకుహాజరయ్యారని, 111 మందివిద్యార్థులుగైర్హాజరయ్యారని తెలిపారు.

## ఎన్నికల బాండ్ల వివరాలను బయటపెట్టాలి

### సీపీఎం ఆధ్వర్యంలో నిరసన



ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట నిరసన తెలుపున్న సీపీఎం నాయకులు

**కల్వకుర్తి, మార్చి 11 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించి ఎన్నికల బాండ్ల వివరాలను బయటపెట్టనందున సీపీఎం ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎస్‌బీఐ బ్యాంక్ ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు చిలుక బాల్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై ఎన్నికల బాండ్లను అడ్డగోలుగా తీసుకున్నదని, దీని ద్వారా వేల కోట్ల రూ॥లు బీజేపీ ఖాతాలో జమ చేసుకొని ఎన్నికల్లో అడ్డగోలుగా ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు. బాండ్ల వివరాలు ఎన్నికల కమిషన్‌క్ ఇవ్వాలని ఎస్‌బీఐ బ్యాంక్ ఆలిండియా చైర్మన్ బీజేపీకి కొత్తగా మారారని చైర్మన్‌ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, ఆంజనేయులు, ఎపీ మల్లయ్య, బాలస్వామి, శివరాములు, చంద్రయ్య, పరుశరాములు తదితరులు ఉన్నారు.

## హరనాథశర్మకు అన్ని తామై అంత్యక్రియలు నిర్వహించిన విశ్రాంత ఉద్యోగులు



హరనాథశర్మ (ఫైల్)

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** జాతీయోన్నత పాఠశాలలో ఆంగ్లం బోధించి 29 ఏళ్ల క్రితం పదవి విరమణ పొందిన హరనాథశర్మ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్నారు. హరనాథశర్మ భార్య గతంలోనే మృతి చెందడంతో హరనాథశర్మ ఒంటరిగా జీవిస్తూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. హరనాథశర్మ మృతదేహానికి తోటి విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జనుంపల్లి రాంచంద్రారెడ్డి, హెడ్‌క్వార్టర్ అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డిల నేతృ త్వంలోకార్యకర్తలు వెంకటశెట్టి, పాండు రంగయ్య, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, మోహన్‌రెడ్డి, యువకులు హరీష్‌లుఅన్ని తామైసాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. హరనాథశర్మకు తోటి విశ్రాంత ఉద్యోగులు అంత్యక్రియలు నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని అనుసరించాలి

### - మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్



బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న పలువురు నాయకులు

**కల్వకుర్తి, మార్చి11 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని అనుసరించాలని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. భక్తితోనే ముక్తి లభిస్తుందని, సన్మార్గంలో నడిచినప్పుడు మానవాళి జీవన శైలిలో మార్పు వస్తుందన్నారు. కల్వకుర్తి పట్టణంలోని మదేలయ్య స్వామి దేవస్థానంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ దేవస్థానంలో బ్రహ్మోత్సవాలను అగరంగా వైభవంగా నిర్వహించారని నిర్వాహకులను సన్మానించారు. బ్రహ్మోత్సవాల నిర్వాహకులు ప్రముఖులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కుదుముల చంద్రకాంత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షానవాజ్‌ఖాన్, బీజేపీ నాయకులు మొగిలి దుర్గప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కనిపించిన నెలవంక

### - రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 11, ప్రభాతవార్త:** ముస్లింలకు పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం అయింది. రంజాన్ దీక్షలు మంగళవారం తెల్లవారుసాము నుంచి ప్రారంభం కానున్నాయి. సౌదీ అరేబియాలో (మార్చి11)న చంద్రుడు కనిపించినందున మొదటి నుంచి అనగా మంగళవారం నుంచి దేశం మొత్తం ఉపవాస దీక్షలు ప్రారంభిస్తారు. సౌదీ అరేబియాలో చంద్రుడుకనిపించిన ఒకరోజు తర్వాత భారత్‌లో కనిపిస్తుంది. ఈనెలలో ముస్లిం సోదరులు తెల్లవారుజాము నుంచే సాయంత్రం వరకు ఉపవాసం ఉంటారు. ముస్లింలు నెలరోజులపాటు అత్యంత నిష్టతో దీక్షలు చేపట్టనున్నారు. ప్రత్యేక ప్రార్థనల కోసం ఇప్పటికే మసీదులు ముస్తాబయ్యాయి. దేశవ్యాప్తంగా రంజాన్ మాసం ప్రారంభమైనట్లు మతపెద్దలు తెలిపారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు కనీసం మంచి నీళ్లు కూడా తీసుకోరు. ప్రతి రోజు ఐదు సార్లు నమాజ్ చేయడంతోపాటు ఖురాన్ రంజాన్ ముగిసిన తర్వాత ముస్లింలు ఈద్ ఉల్ ఫిత్ జరుపుకొంటారు. ముస్లింలకు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీలు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, పోతుగంటి రాములు, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ గెలుపు తథ్యం..!

మొదటి పేజీ తరువాయి భాగం..

నవీన్‌రెడ్డి అభ్యర్థించారు. ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు అన్ని వర్గాల నాయకుల సహాయ సహకారాలు తనకు పుష్కలంగా ఉంటాయని గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ ఈటా గణేష్, మున్సిపల్ చైర్మన్ నరెందర్, కిశోంపేట ఎంపిపి రవిందర్ యాదవ్, మామిడిపల్లి ఎంపిటిసి మాధవి రవిందర్, షాద్‌నగర్ కౌన్సిలర్ వెంకటరామిరెడ్డి, జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీటిసిలు, ఎంపిపిలు, కౌన్సిలర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### ●ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎండి అబ్దుల్ ఖాదర్

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాడ్వట్ గ్రామంలో ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో ప్రజలకు పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సిసి కెమెరాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలైన డ్రగ్స్, గంజాయి, గుట్కా, మద్యపానం మొదలైనవాటికి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్య కారణాల పాలవుతారని ఆర్థికంగా కుటుంబాలు దెబ్బ తింటాయని, మత్తు పదర్థాలకు బానిసలై జీవితాలు నాశనం అవుతాయని కావున ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా డయల్ 100కి డయల్‌చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది, కళాబృందం సభ్యులు సురెందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్యనాయక్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

### పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు ఎన్‌పి వెంకటేష్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 11 ప్రభాతవార్త:** గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా ముదిరాజ్ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత మేలు జరిగే అవకాశం ఉంటుందని పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు ఎన్‌పి వెంకటేష్‌లు కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ బిసి వర్గాల్లో అనాదిగా వెనుకబడుతున్న ముదిరాజ్‌లను ఆర్థికంగా, రాజకీయంగా ముందకు తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ముదిరాజ్‌లు అండగాఉన్నారని పేర్కొన్నారు. గత పాలకులు ముదిరాజ్ సామాజిక వరాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగకుండా ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని గత అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజులందరూ పార్టీకి అండగా నిలిచి ప్రభుత్వాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పోరేషన్‌తో పాటు ముదిరాజ్‌లను బిసి డి గ్రూపు నుండి బిసి ఏ గ్రూపులోకి మార్చే విషయమై కమిషన్‌ను ఏర్పాటు చేసి పార్లమెంట్ ఎన్నికల్లోపే ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్‌లను రాజకీయంగా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందనిఅన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్‌లకు కేటాయించిన సీట్లలో మక్తల్ నుండి వాకిటి శ్రీహరి ముదిరాజ్ ఒక్కరే గెలిచారని, వారి ద్వారా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం సమర్పించి ముదిరాజ్‌ల సమస్యలను ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోపే ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ముగిసిన నామినేషన్ల గడువు

- 16నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు
- ఉమ్మడి జిల్లాలో 1439 ఓటర్లు



నామినేషన్ దాఖలు చేస్తున్న మున్నూరు రవి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి11, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. సోమవారంతో మొత్తం 16నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున మన్నె జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ తరపున నవీన్‌రెడ్డి, ఉద్యమకారుడు మున్నూరు రవి తోకలిపి మొత్తం 16 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల పరిశీలన మంగళవారం చేపట్టనున్నారు. మార్చి14న ఉపసంహరణ, 28 ఎన్నికలు నిర్వహించనగా ఏప్రిల్2న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఉమ్మడి జిల్లా లోని జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలిపి మొత్తం 1439 మంది ఓటర్లుఉన్నారు. ఇందులో ఇద్దరుఎంపీలు, 14మంది ఎమ్మెల్యేలు, 83మంది జెడ్పీటీసులు, 449మంది మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారు.

| అభ్యర్థి | పార్టీ |
|---|---|
| మున్నూరు రవి | స్వతంత్ర |
| గడీల కుమార్ గౌడ్ | స్వతంత్ర |
| ఎస్ క్రిష్ణ | స్వతంత్ర |
| మన్నె జీవన్‌రెడ్డి | కాంగ్రెస్ |
| జి బలరాంరెడ్డి | స్వతంత్ర |
| మంగి విజయ్ | స్వతంత్ర |
| పి సుమలత | స్వతంత్ర |
| నవీన్‌కుమార్‌రెడ్డి | బీఆర్ఎస్ |
| ఎన్ లక్ష్మీరెడ్డి | బీఆర్ఎస్ |
| సుదర్శన్ గౌడ్ | స్వతంత్ర |
| మహ్మద్ రహీంఖాన్ | స్వతంత్ర |
| పి శ్రీకాంత్ | స్వతంత్ర |
| దేవి రవీందర్ | స్వతంత్ర |
| ఆర్ జీవన్‌రెడ్డి | స్వతంత్ర |
| సుధాకర్‌రెడ్డి | స్వతంత్ర |







నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థులు

## ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** ఎలక్టోరల్ బాండ్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంక్ ముందు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై ఎన్నికల బాండ్లను అడ్డ గోలుగా తీసుకున్నదని, దాని ద్వారా వేల కోట్ల రూ॥లను బీజేపీ ఖాతాలో జమ చేసుకొని ఎన్నికల కోసం వాడుకుంటున్నారని, వీటిని వెంటనే ఎని క్నల కమిషన్ బహిర్గతం చేయాలని, ఎస్‌బీఐ వెంటనే బాండ్ల వివరా లను ఎన్నికల కమిషన్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్‌బీఐ చైర్మన్ బీజేపీకి నరేంద్రమోడీకి లోపల సహకరిస్తుందని, అందుకే సమయం కావాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారని, సుప్రీంకోర్టు వెంటనే వివరాలు ఇవ్వాలని ఆదేశించాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేశ ప్రజలందరికిఎలక్ట్రాన్ల బాండ్ల వివరాలుతెలువాలని, అందులో నైతిక ప్రజలను అర్థం చేసుకుంటారని, దీని ద్వారా బీజేపీ నిజాయితీ ప్రజలకు బట్టబయలవుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత, జిల్లా నాయకులు అశోక్, రామయ్య, సత్యనారాయణ, శివరాం, రవి, కార్తీక్, చారి తదితరులు ఉన్నారు.

## రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం: మాజీ మంత్రి

**గోపాలపేట మార్చి 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు పట్ల ప్రజలు అసహన్నంగా ఉన్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం గోపాలపేట మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్‌లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రేవల్లి గోపాలపేట మండలంలోని అన్ని గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయ శంఖం మోగుతుందని అన్నారు. కాబట్టి నాయకులు, కార్యకర్తలు దృష్టి పెట్టి విజయానికి కృషి చేయాలని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ పతనానికి కారణమైన వారిని గుర్తించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన ఒక్క నెలలోనే ప్రజలలో వ్యతిరేకత మొదలైందని అన్నారు. ప్రభుత్వాన్ని నడిపే సమర్థత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రైతుబంధురైతు రుణమాఫీ ధాన్యం కొనుగోలుపై 500 బోనాల నిలుపుకోవాలన్నారు. అదే విధంగా రైతులకు సాగునీరు కరెంటు ఇవ్వలేకపోవడం పట్ల రైతులు సాగు చేసిన పంటలను మూగజీవాలకు మేతగా వేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. ఆరు గ్యారెంటీలు 420 మోసం అన్నారు. ఇక నుంచి మండల కమిటీలు గ్రామ కమిటీలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ కోసం నిరంజన్ రెడ్డి కోసం పనిచేసే వాళ్లు మాత్రమే బిఆర్ఎస్ పార్టీలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్ నాగం తిరుపతిరెడ్డి, కురుమూర్తి యాదవ్, చంద్రశేఖర్, నందిమల్ల అశోక్ సేనాపతి తిరుపతయ్య, మధుసూదన్‌రెడ్డి, శేఖర్ హర్యానాయక్, మసీద్ శ్రావణ్, వద్దేమాన్ రవి రాజారెడ్డి, బిల్లకంది రాజు, శేఖర్ యాదవ్, ఎంపిటిసిలు తాజా మాజీ సర్పంచులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నివారణ కార్యక్రమం

**భూత్పూర్, మార్చి 11, ప్రభాతవార్త :** భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా సోమ వారం పట్టణంలోని అమిస్తాపూర్ కుష్టువ్యాధి గుర్తింపు, నివారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ నెల 11 నుంచి 14వ తేది వరకు పక్షం రోజుల పాటు ప్రతి గ్రామంలో కుష్టువ్యాధిని గు రించేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ తెలిపారు. ఈ పక్షం రోజులు ఆరోగ్య సిబ్బంధి, ఆశకార్యకర్తలు ఇంటింటికి వెళ్లి రోగులను గుర్తించి తగిన మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. చర్మంపైన పాలిపోయిన గోదుమరంగు, రాగి రంగు స్పర్శజ్ఞానం లేని తెల్లమచ్చలు, కాళ్లు చే తులు, నరాల్లో వాపులు, నొప్పి, బలహీనత, తిమ్మిర్లు, ముఖంపై చెవి బయట నూనె పూసినట్లు మెరుస్తున్న వైనం, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం, చేతివేళ్లు, అరికాళ్లలో స్పర్శను కోల్పోయినట్లుండడం వంటి లక్షణాలుంటే కుష్టువ్యాధిగా నిర్ధారించి తగిన మందులు పంపీణీ చేస్తామని డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ తెలిపారు. సోమవారం అమిస్తాపూర్‌లో నిర్వహించిన కార్యక్ర మానికి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ క్రిష్ణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శంకర్, జిల్లా కుష్టువ్యాధి నివారణ అధికారిణి జరీ నాతో పాటు పీహెచ్‌సీ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అయూబ్‌ఖాన్, హెల్త్ అసిస్టెంట్లు ప్రమోద్‌కుమార్, కృపావతి ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంధి పాల్గొన్నారు.

## ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ నరేందర్ కుమార్‌కి ఘనంగా సన్మానం

**వనపర్తి టౌన్, మార్చి 11, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఈ మధ్య దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక అవార్డు రాష్ట్రంలోని మూడు విభాగాల్లో ప్రావీణ్యం సాధించిన, మూడు విభాగాల వ్యక్తులను గుర్తించి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మారక అవార్డు ప్రకటించినందున దాంట్లో ముఖ్యులుగా డాక్టర్ నరేంద్ర కుమార్ ఉండడంతో పాటు ఆయనకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా సన్మానించి అవార్డు ఇచ్చిన క్రమంలో, వనపర్తి పట్టణానికి వనపర్తి జిల్లాకు పేరు వచ్చిందని, వనపర్తికి పేరు తెచ్చిన మన జిల్లా సూపరింటెండెంట్ డా. నరేందర్ కుమార్‌కి ఐక్యవేదిక ఘనంగా సన్మానించడం జరుగుతుందని ఇలాంటి వ్యక్తులు వనపర్తి లో పనిచేస్తూ వనపర్తికి మంచి పేరు తెచ్చి పెట్టడం శుభసూచకమని, ఇలాంటి వారిని వనపర్తి ఆదరిస్తుందని వారికి ప్రజల తరపున మేము ముందుకు వచ్చి ఘనంగా సత్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ పేర్కొన్నారు. డాక్టర్ నరేంద్ర కుమార్ సౌత్ ఇండియాలోని 30 వేల ఆపరేషన్ చేసి రికార్డు సృష్టించారని వారికి ఈ సందర్భంగా మేము ఈ చిరు సత్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ కళాకారుడు డప్పు స్వామి, దళిత సంఘ నాయకుడు గంధం సుమన్, నాయకులు శివకుమార్, శంకర్, రాములు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సామాజిక తనిఖీలు

**భూత్పూర్, మార్చి 11, ప్రభాతవార్త :** గ్రామాల్లో నిరుద్యోగితను తొల గించి వారికి ఏడాదిలో వంద రోజుల పనిదినాలు కల్పించి తద్వారా వారిని ఆదుకునేందుకు 2005 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్‌ఆర్‌ఈజీఎస్)ను కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని విస్తరించేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీఎన్‌ఆంఈజీఎస్)మార్చి గ్రామీణ కూలీలు, వ్యవసాయ కలీలకు పనిదినాలు కల్పించేందుకు పథకాన్ని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాల్లో విస్తరించారు. గ్రామాల్లో మట్టి రోడ్ల నిర్మాణాలు, ట్యాంకులు, చెట్ల పెంపకం, సామాజిక వనప థకాలు, గుంతలు తద్వడం, పూడ్చుడం వంటి చిన్న చిన్న పనులకు ఈ పథకం కింద గ్రామీణులకు చేతినిండా పనికల్పిస్తున్నారు. ఇందులో క్షేత్ర సహాయకులు(ఫీల్డ్ అసిస్టెంట్లు), సాంకేతిక సహాయ కులు(టెక్నికల్ అసిస్టెంట్లు), గ్రామకార్యదర్శులు (పంచాయతీ సెక్రట రీలు), ఎపీఓలు, పీఓలను పర్యవేక్షణకు నియమించి ఉపాధి హామీపనులు సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పనులు స్థానిక సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపిటీసీల ఆధ్వర్యలో నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రతీ ఏటా జిల్లా స్థాయి అధికా రులు సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో సామాజిక తనిఖీ(సో షల్ ఆడిట్)లు చేస్తారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల సమక్షంలో సోషల్ ఆడిట్ నిర్వహి స్తారు. ఇం దులో భాగంగా సోమవారం భూత్పూర్ మండలపరిషత్ కార్యాల యంలో ఎంజిఎన్‌ఆర్ ఈజీఎస్ కింద నిర్వహించిన 14వరౌండ్ 202 2-2023సంవత్సరంలో 605పనులకుగానురూ.3కోట్ల 52లక్షల 79వేల117 రూపాయలకుగాను సోషల్‌ఆడిట్‌ను జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి (డీఆర్‌డీఓ) నర్సింహులు, అదనపు జిల్లా గ్రామీణాభివృ ద్ధి అధికారిణి ముషాయిదా బేగం, ఓంబడ్స్ పర్సన్ సంతోష్ బృందం నిర్వహించారు. చాలా గ్రామాల్లో పీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసి స్టెంట్లు సంబంధిత అధికారుల సంతకాలు లేకుండా బిల్లులు డ్రా చే సినట్లు తేల్చారు. ఎంబి రికార్డులు చేయకుండా, కొన్ని గ్రామా ల్లో జాబ్ కార్డులు ఇచ్చినట్లు, జాబ్ కార్డుల్లో ఉండి వాస్తవానికి లేని వారి పేర్లు తొలగించకుండా అలాగే రికార్డులు చూపించడాన్ని జిల్లా అధికారులు తప్పు పట్టి ఈజీఎస్ సిబ్బంధి, ఉద్యోగుల్ని నిలదీశారు. చెట్లు లేకున్నా చెట్ల పెంపకాన్ని రికార్డుల్లో చూయించడాన్ని అధికారు లు తప్పు పట్టారు. భూత్పూర్ మండలంలోని కొన్ని గ్రామాల్లో ఈజీ ఎస్ పనులు అవకతవకలు జరిగాయని అధికారులు కనిపెట్టారు. ఆడిట్ రాత్రి పొద్దుపోయే దాకా జరిగింది. భూత్పూర్ మండల పరిష త్ అధికారి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సోషల్ ఆడిట్‌లో ఆయా గ్రామాల సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచా యతీ సెక్రటరీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 11 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే శాంతియుత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో (ఐటిబిపి) ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించడం జరుగుతుందని, అలాగే ప్రశాంత వాతావరణంలోఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం అని సిఐ తెలిపారు. మాగనూరు టౌన్ వాడ్వాట్ గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వ హించేందుకు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈఫ్లాగ్‌మార్చ్‌నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రజలందరికి జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిం చారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్, కేంద్ర సాయుధబలగాలు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## వేములలో భజన పోటీలు

**ఇటిక్యాల మార్చి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేముల గ్రామంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన భజన పోటీలలో గెలుపొందిన ప్రథమ బహుమతి వనపర్తి జిల్లా మందా పురం గెలుపొందగా వారికి ఎర్రవల్లి ఎంపిటిసి కాంగ్రెస్ నాయకుడు నీలి లక్ష్మి శ్రీనివాసులు సోమ వారంఉదయం అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ నాయకులు లక్ష్మన్న, శ్యాంసుందర్రావు, శేఖర్, సురేష్, రాజేశ్, బాబు, ప్రభాకర్ పాల్గొన్నారు.



భజన పోటీలో గెలుపొందిన వారికి 30 వేల బహుమతిని అందజేస్తున్న దృశ్యం